వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 03 ఆగస్టు 2022

## ఉగ్రరూపం దాల్చిన పాపాగ్ని - ఇబ్బందుల్లో గ్రామ ప్రజలు


నదీ ప్రవాహానికి కల్వర్టు తెగిపోయిన దృశ్యం

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 2 ప్రభాతవార్త :

నీటితో కళకళలాడుతూ పరవళ్ళు తొక్కుతూ నీటి ప్రవాహాన్ని దాల్చే విధంగా నారు సాగుతోంది. మండలంలోని టి.సదుం గ్రామ పంచాయితీలో జంబుగానిపల్లె, చెన్నరాయునిపల్లె గ్రామాల సమీపాన పాపాగ్ని నది ఇటీవల కురిసిన వర్షాలతో పొంగి పోర్లుతోంది. ఈ క్రమంలో ఏడాదిలోనే పాపాగ్ని నదిపై నీరు ప్రవహించి కల్వర్టు కూడా మూడు పర్యాయాలు కొట్టుకుపోయింది. పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో మరోసారి తెగిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. చెన్నరాయునిపల్లె గ్రామస్థులకు నీటి కాలువతో ఎదురయ్యే ప్రమాదం జరగనున్నట్లు తెలిపారు. చేలూరు, చెన్నరాయనిపల్లె మధ్యలో నీరు ఏటితో ప్రవహిస్తోందని ఈ ఏరు నీరు ఎక్కువశాతం వస్తే చెన్నరాయునిపల్లె గ్రామస్థులు పాపాగ్నినది రహదారి కల్వర్టు నది ప్రవాహానికి తెగిపోయేందుకు సిద్దంగా ఉంది. సంబంధించి అధికారులు స్పందించి పాపాగ్ని నది ఆనకట్ట తెగకుండా మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరుతున్నారు.

## రైల్వేకోడూరు సమస్యల పట్ల కేంద్రమంత్రి సానుకూలం

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు


కేంద్రమంత్రి మిథున్‌గడ్కారిని కోడూరు సమస్యలను వివరిస్తున్న ఎంపి మిథున్, ఎమ్మెల్యే కొరముట్ల,

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన బైపాస్‌రోడ్డు, పలురకాల నియోజకవర్గ సమస్యలను రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్రమంత్రి మిథున్‌గడ్కారికి వివరించినట్లు రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ప్రభాతవార్తతో ఫోన్‌లో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పట్ల కేంద్ర మంత్రి సానుకూలంగా స ్పందించారని అన్నారు. అందుకు కేంద్రమంత్రికి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. రానున్న రోజుల్లో రైల్వేకోడూరు ప్రధాన సమస్యలు పరిష్కారమయ్యేందుకు శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దేశభక్తి జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలి

### హర్ ఘర్ తిరంగా వక్షోత్సవాల్లో అందరూ భాగస్వామ్యం కావాలి

### కలెక్టర్ విజయ్ రామరాజు



కడప, ఆగస్టు 2 ప్రభాతవార్త :

జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య, తెలుగు నాటక రంగంలో విశిష్ట సేవలు అందించిన బళ్ళారి రాఘవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ఆజాదికా అమృత మహోత్సవ్ లో " హర్ ఘర్ తిరంగా'' కార్యక్రమాలలో భాగంగా 2వ రోజు జాతీయపతాక నిర్మాత పింగళి వెంకయ్య, తెలుగు నాటకరంగంలో విశిష్ట సేవలు అందించిన బళ్ళారి రాఘవల జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో తొలుత జ్యోతి ప్రజ్వలన గావించిన ముఖ్య అతిథులు.. పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా అజాదీకా అమృత్ మహోత్సవాలలో భాగంగా " హర్ ఘర్ తిరంగా'' కార్యక్రమాలు 'తేదీ 1-8-2022 నుండి 15-8-2022 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం భారత ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, నాటక రంగానికి ఎనలేని కృషి చేసిన బళ్ళారి రాఘవ ఉత్సవాలను నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. అలాగే భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అన్నారు. ఏ దేశం ఎగిన మన దేశ ఘనతను చాటి చెప్పాలని అన్నారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, నాటక రంగానికి ఎనలేని కృషి చేసిన బళ్ళారి రాఘవ స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా సురభి నాటకాలు రాష్ట్ర వ్యాప్తంగా గానే కాకుండా దేశ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి గాంచినవని సురభి నాటకాలు తెలుగు కళా సంపద అన్నారు. సురభి నాటకాలను జిల్లాలో ప్రదర్శించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మరచిపోయే కళలను కాపాడి కళాకారులను ప్రోత్సహించాలని చెప్పారు. ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని, జాతీయ భావాన్ని ఉట్టి పడేలా చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ, ఇన్ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి రామ్మోహన్, జిల్లా టూరిజం అధికారి కుల్లాయి స్వామి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంపై విస్తృత అవగాహన కల్గిఉండాలి

### కలెక్టర్ గిరీషా పిఎస్



రాయచోటి, ఆగస్టు 2 ప్రభాతవార్త :

జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కేవలం కాగితాలపైనే కాకుండా సమాజంలో మార్పు తీసుకువచ్చేలా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీషా ఐఎఎస్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ నేతృత్వంలో మొట్టమొదటి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్ పి హర్ష వర్ధన్ రాజు, జే సి తమీం అన్సరియా, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నూతన జిల్లా ఏర్పడిన ఏప్రిల్ 4 నుండి జూలై 15 మధ్య కాలంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం 1989 కింద నమోదైన వివిధ కేసుల స్థితిగతుల అజెండా అంశంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలీసు శాఖలోని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి డీఎస్పీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా డీఎస్పీలు తమ పరిధిలోని కేసుల స్థితిగతులపై జిల్లా కలెక్టర్‌కు సమగ్ర సమాచారం అందించారు. జిల్లాలో ఇప్పటి వరకు 28 కేసులు నమోదైనట్లు డీఎస్పీలు తెలిపారు. ఇంకా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ నివేదిక ప్రకారం, అన్నమయ్య జిల్లాలో 2022 జనవరి 1 నుండి జూన్ 30మధ్య 83 పెండింగ్ కేసులు ప్రత్యేక సెషన్స్ కోర్ట్‌లో ఉన్నాయని వివరించారు. అనంతరం చట్టం అమలుపై డివిజన్ స్థాయి సమావేశాల నిర్వహణ గురించి జిల్లా కలెక్టర్ ఆర్డీఓలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి జిల్లా స్థాయి సమావేశానికి ముందు డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆర్డీఓలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇంకా డివిజన్ స్థాయిలో పరిష్కారం కాని కేసులను జిల్లా స్థాయి సమావేశానికి తీసుకురావాలన్నారు. ప్రతినెలా 30వ తేదీన ఎస్సీ, ఎస్టీలకు చెందిన ముఖ్య ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి మండల స్థాయి సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా చట్టంకు సంబంధించిన ఎలాంటి కేసులనైనా తమ దృష్టికి తీసుకురావాలని కమిటీ సభ్యులను కోరారు. సమావేశం ముగింపులో కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కేవలం కాగితాలపైనే కాకుండా, పటిష్టవంతంగా జిల్లలో అమలయ్యేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం బాలల హక్కుల పరిరక్షణ పోస్టర్‌ను ఎమ్మెల్యే, ఎస్పీలతో కలిసి జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లె ఆర్ డిఓలు రంగస్వామి, మురళి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి జాకీర్ హుస్సేన్, బీసీ వెల్ఫేర్ అధికారి సందప్ప, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సి.అంజనప్ప, ఎస్ శివశంకర్, కే వెంకటరమణ, డి వెంకటరమణ, ఫరీదా, లలితమ్మ, జిల్లా స్థాయి అధికారులు, డీఎస్పీలు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా..

### - పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవల జయంతి వేడుకలు

### - జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్


పింగళి, బళ్లారి రాఘవల చిత్రపటాలకు వందనం చేస్తున్న ఎస్పీ

కడప క్రైం, ఆగస్టు 2, ప్రభాతవార్త:

ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పింగళి వెంకయ్య తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. భారత జాతీయోధ్యమంలో పింగళి కీలక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేశారు. సత్యం, అహింసలను ఆచరించడం వల్ల దేశం సుభిక్షంగా ఉంటుందని విశ్వసించిన మహనీయుదని, ఆ స్ఫూర్తితోనే మహాత్మాగాంధీ సూచనలతో జాతీయ పతాకానికి పింగళి రూపకల్పన చేశారన్నారు. పింగళి వెంకయ్య (మిగతా IIవ పేజీలో)

## నాడు ఆపారు - నేడు పనులు చేశారు.

### ప్రభుత్వ భూమి ఆక్రమణపై బోర్డు ఏర్పాటు

### నాడు పనులు ఆపిన రెవెన్యూ అధికారి పనులు చేసుకోమన్నట్లు సమాచారం

### ఇలా అయితే ప్రభుత్వ భూములు కాపాడేదెవరు



సంబేపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :

ప్రభుత్వ భూమి అని ఆక్రమణకు గురవుతున్నదని ప్రభుత్వం బోర్డు ఏర్పాటుచేసి నాడు జరిగే పనులు ఆపేశారు. అయితే నాడు ఆపిన పనులు ఓ రెవెన్యూ అధికారి పనులు చేసుమన్నట్టు విశ్వసనీయ సమాచారం ఇలా అయితే ప్రభుత్వ భూములను కాపాడేది ఎవరు అని గ్రామంలో పలువురు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే సంబేపల్లి మండలం దేవ పట్ల గ్రామం సర్వేనెంబర్ 264లోని 4.73 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ పై పత్రికల్లో వార్తల రావడంతో అప్పట్లో స్పందించిన తాసిల్దార్ సంత్యానందం ప్రభుత్వ భూమి ఆక్రమణ పై విచారణ చేపట్టారు. విచారణలో వాస్తవం తేలడంతో 4.73 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి అందులో ఉన్న గుడిసెలను తొలగించి అక్రమ కట్టడాలను నిలిపివేశారు. సర్వేనెంబర్ 264లో ఎవరు (మిగతా IIవ పేజీలో)

## పలు చోరీ కేసుల్లోని ముద్దాయిలు అరెస్టు

### రూ.30,62,380 విలువగల అభరణాలు స్వాధీనం

### వివరాలలు వెల్లడించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు



రాయచోటి, ఆగస్టు 2 ప్రభాతవార్త :

పలు చోరీ కేసుల్లో ముద్దాయిలను అరెస్ట్ చేసి విలువైన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మంగళవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. వివరాల్లోకి వెళ్తే జిల్లా లోని చిన్నమండెం లో గత నెల 15 న బంగారు దుకాణంలో జరిగిన చోరీని అన్నమయ్య జిల్లా పోలీసులు చేదించారు. 39 లక్షల62 వేల 380 రూపాయలు విలువచేసే బంగారు వెండి నగలను పోలీసులు రికవరీ చేశారు. ఇద్దరు నిందితులను రెండు రోజుల క్రితం అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నగలతో పాటు 1.55 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు వెల్లడించారు. పట్టుబడిన నిందుతులు తోట రాజేష్, హరిప్రసాద్‌లు ఇద్దరు కుడా చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం వెంకటగిరి దళితవాడకు చెందిన తోట రాజేష్ స్నేహితుడు హరిచంద్ర ప్రసాద్ పాత నేరస్తులేనని తెలిపారు . సంబేపల్లి మండల పరిధిలోనే మూటకట్ల వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు అనుమానితులు బైక్ పై వస్తూ పోలీసులను చూసి పారిపోయారు .తమ సిబ్బంది వారిని వెంబడించి పట్టుకొని విచారణ చేయడం జరిగిందన్నారు. వేలిముద్రలు ఇతర సాంకేతికత ఉపయోగించి పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి చిన్నమండెం లోని బంగారు దుకాణంలో చోరీ చేసిన నిందితులు వీరేనని నిర్ధారణకు వచ్చామన్నారు .ఈ ఇద్దరి నిందితులలో తోట రాజేష్ గతంలో 17 కేసులలో ముద్దాయిగా ఉన్నాడని, హరిప్రసాద్ ఒక కేసులో ముద్దాయిగా ఉన్నాడని తెలిపారు .35 లక్షల రూపాయలు విలువచేసే బంగారు ఆభరణాలు నాలుగు లక్షల రూపాయలు విలువచేసే వెండి నగలను వీరి వద్దనుండి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. నిందితులను రాయచోటి కోర్టులో హాజరుపరచామని ఎస్పీ తెలిపారు. అడిషనల్ ఎస్పీ రాజకుమార్ డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో తక్కువ సమయంలోనే ఇంత పెద్ద చోరీని ఛేదించిన సీఐలు లింగప్ప సుధాకర్ రెడ్డి గోవిందరెడ్డి ఎస్సై రామాంజనేయులుఇతర సిబ్బందిని అభినందించి నగదు రివార్డులను అందజేశారు.

## ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తున్న జగన్ ప్రభుత్వం

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా



కడప, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మంగళవారం నగరంలోని 17 రోజు 19వ డివిజన్ 1వ వార్డు పరిధిలోని ఎర్రముక్కపల్లి సర్కిల్ నుండి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మేయర్ సురేష్ బాబుతో కలసి ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రికి అభిమానులు,నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ఆయనకు తెలుపడం జరిగింది. ఉపముఖ్యమంత్రి 19 వ డివిజన్‌లోని 1 వ వార్డు లోని ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలు, సేవలు పట్ల లబ్ది దారుల మనోగతాన్ని తెలుసుకుంటూ ముందుకు సాగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారిని కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ''గడప గడపకు మన ప్రభుత్వం' ముఖ్య ఉద్దేశం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అర్హత ఉన్న వారు ఎవ్వరు కూడా సంక్షేమ పథకాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న పథకాలపై ప్రతి కుటుంబంతో మాట్లాడుతూ.... కరోనా కష్టకాలంలో నూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపలేదని అమ్మఒడి, వైయస్సార్ పింఛన్ కానుక, వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా,వైయస్సార్ ఆరోగ్యశ్రీ, వాహనమిత్ర వైయస్సార్ వసది దీవెన, వైయస్సార్ విద్య దీవెన, పేదలందరికీ ఇల్లు వంటి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తూ... గడపగడపకు ఆయన పర్యటన సాగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మూడేళ్ల పాలనలో మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నవరత్నాల రూపంలో ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు.. గడప గడపా తిరిగిన...అహమ్మద్ బాష,డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి,డిప్యూటీ కమిషనర్ రమణా రెడ్డి, 19/1 డివిజన్ కార్పొరేటర్ శిరీష, 19/1 డివిజన్ కార్పొరేటర్ లక్ష్మయ్య, ఇతర నగర కార్పొరేటర్లు, వైఎస్సార్ సిపి నాయకులు సుభాన్ బాష, అఫ్జల్‌ఖాన్, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్‌లు, డైరెక్టర్స్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ..



కడప కార్పొరేషన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:

కడప నగరంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో భారత జాతీయ త్రివర్ణ పతాక రూపకర్త స్వాతంత్ర్య సమరయోధులు, తెలుగువారి ఘన కీర్తి భారత జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా జాతీయ జెండాను కడప నగర మేయర్ సురేష్‌బాబు, కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జిలు మల్లికార్జున, ఎల్లారెడ్డి, పాకా సురేష్, సుబ్బరాయుడు, రామచంద్రయ్య, బాలస్వామిరెడ్డి, డిష్ జిలానీ, రెడ్డి ప్రసాద్, కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సెక్రటరీలు, ఆర్పీలు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే నవాజ్‌బాషా


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :

ఉన్నత విద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మంగళవారం బిటి కళాశాలలో జాతీయ పతాక రూపకర్త పింగలి వెంకయ్య జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పింగలి వెంకయ్యను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయసాధన కోసం కృషి చేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలు గర్వించదగ్గ విధంగా మన జాతీయ జెండాను రూపొందించిన పింగలి వెంకయ్యను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. బిటి కళాశాల ఎంతో చరిత్ర కలిగినదని స్వాతంత్ర్య ఉద్యమాల్లో కూడా హోమరూల్ ఉద్యమం ఇక్కడే పురుడుపోసుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. అంతేకాక జాతీయ గీతమైన జనగణమన బెంగాల్ నుంచి ఆంగ్లంలోకి ఇక్కడే అనువదించడం విశేషమన్నారు. విద్యార్థులు బావితరాలకు నాయకత్వం వహించే విధంగా ఎదగాలన్నారు. అనంతరం మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి మాట్లాడుతూ జాతీయ జెండా రూపకర్త పింగలి వెంకయ్యను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, వైస్ ఛైర్మెన్‌లను కరస్పాండెంట్ మునిరత్నం అధ్యాపకులచే సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మేస్త్రీ శ్రీనివాసులు, ఎస్‌వి.రమణ, రామశెట్టి శివయ్య, పాల్ చంద్రశేఖర్, రాజేష్, నాయకులు రఫి తదితరులు పాల్గొన్నారు.

## కుటాలమ్మ గుడి స్థలంపై

# ఆక్రమణదారుల డేగకన్ను

### - ఆక్రమణదారుల నుంచి అడ్డుకుంటాం

### పూజారి, గ్రామస్థుల హెచ్చరిక



కమలాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త:

పందిళ్లపల్లె పురాతన కూటాలమ్మ గుడి స్థలంపై ఆక్రమణదారుల కన్ను పడింది. ఎలాగైనా స్థలాన్ని ఆక్రమించుకోవాలని కబ్జాదారులు యత్నిస్తుండడంతో పూజాచిన దళిత వర్గాల ప్రజలు ఎలాగైనా ఆక్రమణల నుంచి అడ్డుకుంటామని హెచ్చరించారు. గొడవలు చోటు చేసుకోకుండా పోలీసులు రంగప్రవేశం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. కమలాపురం మండల పరిధిలోని పందిళ్లపల్లె గ్రామంలో అతి పురాతన కుటాలమ్మ గుడి గతంలో వెలసి ఉండేది. ప్రస్తుతం గుడి శిథిలావస్థకు చేరుకుంది. అయితే ఆలయ స్థలం జాతీయ రహదారి అయిన కడప – తాడిపత్రి రోడ్డును ఆనుకొని ఉండడంతో ఎలాగైనా ఆక్రమించుకోవాలని అధికార పార్టీ నాయకులు గ్రామంలోని మరికొందరు ఆ స్థలాన్ని దక్కించుకోవాలనే ఉద్దేశంతో కబ్జాదారులు గుడి స్థలం చుట్టూ కంచె వేసేందుకు సిద్ధమయ్యారు. అప్రమత్తమైన పూజారి, దళిత వర్గ ప్రజలు మూకుమ్మడిగా వారిని అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే రంగ ప్రవేశం చేసి జరిగిన ఘటనై ఆరా తీసి వాకబు చేశారు. వెంటనే రెవెన్యూ సిబ్బంది అక్కడికి (మిగతా IIవ పేజీలో)

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయ్ రామరాజు



కడప, ఆగస్టు 2 ప్రభాతవార్త :

జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ విజయ్ రామ రాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మనబడి నాడు-నేడు పనులు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ లు, అంగన్వాడీ భవన నిర్మాణాలు, ఉపాధి హామీ పనులు, గ్రామీణ నీటి వనరులు, సంకేమ వసతి గృహాలు తదితర అభివృద్ధి పనుల పురోగతిపై జేసీ సీఎం సాయి కాంత్ వర్మతో కలిసి కలెక్టర్ విజయ్ రామ రాజు సంబంధిత శాఖల ఇంజనీరింగ్, మండల, క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో జరుగుతున్న మనబడి నాడు-నేడు పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా జరుగుతున్న పనులు గ్రామ సచివాలయ భవనాల అన్నింటిని ఆగస్టు చివరిలోగా, రైతు భరోసా కేంద్రాలన్నీ సెప్టెంబర్ చివరి లోగా డాక్టర్ వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఆగస్టు చివరి నాటికి ఎలాంటి పెండింగులు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఇంతవరకు మొదలు కానీ భవనాలను యుద్ధ ప్రాతిపదికన వారం రోజులలోగా ప్రారంభించి.. బేస్మెంట్ స్టేజ్ కు తీసుకురావాలన్నారు. ప్రతి వారం స్టేజ్ కన్వర్షన్ పనులను 20%కు తగ్గకుండా చేయాలని ఆదేశిస్తూ.. పూర్తయిన భవనాలను సంబంధిత శాఖ వారికి వెంటనే అప్పగించాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌ను తనిఖీ చేసి అవసరమైన వాటికి మరమ్మతులు చేయించవలసిందిగా ఆదేశించారు. పిహెచ్ సీల నిర్మాణ పనుల వ్యయం బిల్లులను శుక్రవారం లోపు అప్ లోడ్ చేయాలన్నారు. అమృత్ సరోవర్ పథకంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించి ఆగస్టు 15 లోపు ప్రారంభించేందుకు సంసిద్ధం చేయాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలీల పని దినాలను పెంచాలన్నారు. ఎన్ఆర్ఈజిస్ పరిధిలో జరిగే అన్ని పనులను.. నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. భవన నిర్మాణ పనులకు సంబంధించి ఇసుక, సిమెంట్, ఐరన్ తదితర మెటీరియల్ ను సకాలంలో అందివ్వవడం జరుగుతుందని పనుల్లో ఎక్కడా కూడా అలసత్వం, తాత్సారం లేకుండా లక్ష్యం మేరకు గడువులోగా పూర్తి చేయాలని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పి.డి. యదుభూషణ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, ఎస్.యస్.ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కనక దుర్గమ్మ ఆలయంలో వైభవంగా మంగళగౌరీ వ్రతం

### పసుపు కొమ్ముల అలంకారంతో దుర్గమ్మ అమ్మవారు భక్తులకు దర్శనం

### భక్తులతో కిక్కిరిసిన దేవాలయం



బద్వేలు అర్బన్, ఆగష్టు 02

ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలసిన శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు పబ్బతి చంద్రశేఖర్, దర్శి సుబ్బరాజా, వడ్లపూటి నాగభూషణం మరియు సబ్ జైలు పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో వేద పండితులు ప్రదీప్ కుమార్ శర్మ మంత్రోచ్చరణల మధ్య తెల్లవారుజామునే కనక దుర్గమ్మ అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను శాస్రోక్తంగా నిర్వహించారు. అనంతరం 10 వేల పసుపు కొమ్ములతో దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకారం నిర్వహించారు. ఉదయం అంగరంగ వైభవంగా పలువురు మహిళలచే మంగళగౌరీ వ్రతం కార్యక్రమాన్ని శాస్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్ శర్మ మాట్లాడుతూ శ్రావణ మాసంలో మంగళవారం కనక దుర్గమ్మ ఆలయంలో మంగళ గౌరీ వ్రతం చేపట్టడం వలన అనేక శుభ ఫలితాలు సిద్దిస్తాయని, సకాలంలో వర్షాలు, సంతాన ప్రాప్తి, వివాహాది శుభ కార్యాలు, ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. అనంతరం మంగళగౌరి వ్రతం విశిష్టతను భక్తాదులందరికీ వివరించారు. తెల్లవారు జాము నుండే కనక దుర్గమ్మ (మిగతా IIవ పేజీలో)

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

బ్రహ్మంగారి మఠం, ఆగస్టు 02 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు జాతీయ త్రివర్ణ పతాకం జెండా రూపకర్త పింగళి వెంకయ్య 146వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి విద్యార్థినీ, విద్యార్థులతో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో పాఠశాల నుండి ఐదు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టి భారత్ మాతా కీ జై అంటూ నినాదాలతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుండి 15వ తేదీ వరకూ వివిధ రకాల స్వాతంత్ర్య సమరయోధుల గురించి కార్యక్రమాలు ఉంటాయని, పింగళి వెంకయ్య ఉన్నత జాతీయ భావాలు కలిగిన గొప్ప వ్యక్తి అని, భారత మాతాకు మనకు ఒక జాతీయ జెండా ఉండాలని రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య మనందరం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి పల్లె సర్పంచ్ రామయ్య, ఉపాధ్యాయులు చంద్రహాస రెడ్డి, నరసింహా రెడ్డి, సూర్యనారాయణ, నరసింహులు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధం ఏదీ ?

నిరసన తెలిపిన తెలుగుదేశం నాయకులు

బద్వేలు, ఆగస్టు 02 ప్రభాతవార్త :

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యపాన నిషేధం చేస్తామని అబద్దాలు వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని తెలుగుదేశం నాయకులు ప్రశ్నించారు. మంగళవారం నాలుగు రోడ్ల కూడలిలో నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఝాన్సీ, పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు మాచుపల్లె లక్ష్మీదే వి, ఆదిలక్ష్మి, రాజేశ్వరి, జహంగీర్ బాష, కొంకుల రాంబాబు, రమణ యాదవ్, కౌన్సిలర్ హసన్, మాచుపల్లె వెంకట క్రిష్ణారెడ్డి, వెంకటయ్య యాదవ్, మదన్ లు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఎన్నో వాగ్ధానాలుఇచ్చి, వాటిని మరిచి ప్రజలను మభ్యపెట్టి నట్టేట మోసం చేశారన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చలేని జగన్‌మోహన్ రెడ్డి రాజీనామా

## గడప గడపకు అపూర్వ స్పందన

రామాపురం, ఆగస్టు 2ప్రభాతవార్త:



రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి చేపడుతున్న గడప గడప కార్యక్రమం ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని నీలకంఠరావుపేట మాజీ సర్పంచ్ జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అవి ప్రజలకు చేరాయా లేదా అనే విషయంపై గడప గడపకు కార్యక్రమం రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఇప్పటికే రామాపురం, రాయచోటి, సంబేపల్లి, చిన్నమండెం, మండలాలతో పాటు ఈ మధ్యకాలంలోనే గాలివీడు మండలంలో తిరుగుతున్నారని గ్రామస్తులు శ్రీకాంత్‌రెడ్డికి హారతులు, పూలతో ఘన స్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాయా లేదా అని అడుగుతూ కార్యక్రమాలు చేపడుతున్నారని, ప్రజలు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని చెప్పడంతో శ్రీకాంత్‌రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాయచోటిలో వైఎస్సార్ పార్టీ తరపున గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఘన విజయం సాధిస్తారని, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు.

## సోమేసుల నాగభూషణమ్మ సేవలు చిరస్మరణీయం

నాగభూషణమ్మ మృతి పట్ల పలువురు సంతాపం

బద్వేలు అర్బన్, ఆగస్టు 02 ప్రభాతవార్త :



పట్టణంలోని నెల్లూరు రోడ్ సిద్దేశ్వర కాంప్లెక్స్‌లో నివాసం ఉండే సోమేసుల నాగభూషణమ్మ (90) మంగళవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతిచెందారు. వివరాలలోకి వెళితే సోమేసుల నాగభూషణమ్మకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు కలరు. గత 2 నెలల క్రితం నుండి అనారోగ్యంతో ఇబ్బందిపడు తూ మంగళవారం తుదిశ్వాస వదిలారు. బద్వేలు మహిళా మండలి అధ్యక్షురాలుగా, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్‌గా, బద్వేలు వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా పనిచేసి బద్వేలు ప్రాంత ప్రజల మన్ననలు పొందారు. విషయం తెలుసుకున్న న్యాయవాదులు డి.ఏ.కుమార్, పి.వి.ఎన్.ప్రసాద్, ఆర్.ఆర్.వర్మ, బ్రహ్మారెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, రాజేశ్వరరావు, మురళి, సూర్యాతో పాటు పలువురు న్యాయవాదులు, టీడీపీ సీనియర్ నాయకులు కొంకుల రాంబాబు, రామకృ ష్ణ, యం.సి.ఫర్నీచర్ అధినేత మదళ్ళపల్లె సునీల్ కుమార్, 8వ వార్డు ఇన్‌ఛార్జ్ బోయలకుంట్ల ఖాజావల్లి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి, ల్యాబ్ టెక్నీషియన్ మాల్యాద్రి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, బిజ్జం రమణ, యద్దారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు ఆమె భౌతిక కాయాన్ని సం దర్శించి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచి బద్వేలు ప్రాంతంలో అనేక సంఘాలలో నాగభూషణమ్మ చురుగ్గా పనిచేసి పలువురి మన్ననలు పొందారు. ఆమె అకాల మరణం చాలా బాధాకరం అని, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పింగళి పుట్టినరోజు సంతకాలు

రాజంపేట అర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త



జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య పుట్టినరోజు సందర్భంగా తహశీల్దారు కార్యాలయం బయట ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు నరసింహకుమార్ కూడ కార్యక్రమంలో పాల్గొని సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జాతీయ జెండా రూపకర్త పింగళి మన ఆంధ్ర రాష్ట్రానికి చెందినవారేనని అన్నారు. రూపొందించిన జాతీయ జెండాగా రూపాంతరం చెందడం ఆంధ్రులు గర్వించదగ్గ విషయమన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఇంత ఘనంగా జరుపుకోవడం ఆంధ్రుల అదృష్టమని అన్నారు. 75 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో ఈ మహోత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేసి ప్రభుత్వం సూచించిన విధంగా దిగ్విజయంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ మహోత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, విఆర్ఓలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం అమ్ముతున్న మహిళ అరెస్ట్

ములకలచెరువు, ఆగస్టు 2, ప్రభాతవార్త:

స్థానిక రైల్వేగేటు సమీపంలో కిరాణా కొట్టులో కర్ణాటక మద్యం అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సై వై.స్వామి దాదులు నిర్వహించారు. ఈ దాడుల్లో కె.లలితమ్మ కిరాణా కొట్టులో 53 కర్ణాటక మద్యం ప్యాకెట్లు గుర్తించామని ఎస్సై తెలిపారు. దీంతో ఆమెపై అక్రమ మద్యం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు

ములకలచెరువు, ఆగస్టు 2, ప్రభాతవార్త:



శ్రావణమాసంలో వచ్చే మొదటి పండుగ అయిన నాగులచవితిని మండలంలో మంగళవారం వైభవంగా జరుపుకున్నారు. స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీవినాయకస్వామి ఆలయంలో నాగులచవితి సందర్భంగా నాగ ప్రతిమలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సమీపంలోని పుట్టకు ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌లో ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

కలికిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త



కలికిరి పోలీసు స్టేషన్‌లో మంగళవారం జాతీయ పతాక ఏర్పాటు చేసిన పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఎఎస్ఐలు మధుసూధన్ ఆచారి,మహబూబ్‌బాషల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

## నేడు ఎమ్మెల్యేచే నూతన ఫించన్లు పంపిణి

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 2 ప్రభాతవార్త :

అర్హులైన వృద్దులకు, వికలాంగులకు, వితంతవులకు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో నూతన ఫించన్లు బుధవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిచే పంపిణీ చేయనునట్లు ఎంపిడిఓ తెలిపారు. అర్హులైన వికలాంగులకు, వృద్దులకు, వితంతువులకు నూతనంగా మంజూరు అయిన ఫించన్లను స్థానిక తహశీల్దార్ కార్యాలయం జడ్పిహైస్కూల్ మైదానంలో పంపిణీచేయనున్నట్లు తెలిపారు. పిటిఎం మండలానికి 557, బి.కొత్తకోటకు 477, మొలకలచెరువుకు 347 నూతనంగా ఫించన్లు మంజూరయ్యాయన్నారు.

## రాష్ట్రస్థాయిలో యోగా ఆసనలీగ్‌లో మిట్స్ విద్యార్థి ప్రతిభ

కురబలకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త :



రాష్ట్ర స్థాయిలో యోగా ఆసనలీగ్‌లో మిట్స్ విద్యార్థి ప్రతిభ కనపరచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మెకానికల్ విద్యార్థి అరవింద్ స్పోర్ట్స్ అథారిటీఆఫ్ ఏపి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ లీగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ కనపరిచారు. గుంటూరులో జరిగిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలలో పాల్గొన్నారు. జాతీయ ప్రసంశాపత్రం, మెడల్ అందుకొన్నట్లు ఆయన తెలిపారు. ఈ విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ విజయభాస్కర్‌చౌదరి, డైరెక్టర్ కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్ పీడి రాజేష్, అధ్యాపకులు అభినందించారు.

## ఘనంగా నూతన విద్యార్థుల ఆహ్వాన వేడుక

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త :



పోరుమామిళ్ల పట్టణంలోని మైదుకూరు రోడ్డులో ఉన్న శ్రీ వైష్ణవి సీబీఎస్ఈ పాఠశాల నందు నూతన విద్యార్థుల ఆహ్వాన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కూల్ కరస్పాండెంట్ ఆర్ వి రామకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం మన పోరుమామిళ్ల పరిసర ప్రాంతంలో మన పాఠశాలలో సీబీఎస్ఈ ని పరిచయం చేయడం చాలా సంతోషంగా ఉంది. నూతన విద్యార్థులు చిన్నతనం నుండే ఒక ఆశయంతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ ముందుండాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులంతా కష్టపడి మరి ఇష్టపడి చదవడమే కాక వివిధ రంగాలలో కూడా ముందుండాలని అన్ని రకాలైన సహకారాన్ని విద్యార్థులకు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ఆడం, సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి

– ఏపీ ప్రజా హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు సొద్దల పెంచలయ్య

బద్వేలు అర్బన్, ఆగస్టు 02 ప్రభాతవార్త :



కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నపుడు ఎన్నికల సమయంలో అనేక మార్లు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను అధికారంలోకి వచ్చిన వెంటనే పర్మినెంట్ చేసి తమ జీవితాలలో వెలుగులు నింపుతారని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఏపీ ప్రజా హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు సొద్దల పెంచలయ్య డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక సభలలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రజా హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ : – యువకునికి తీవ్రగాయాలు

చిన్నమండెం, ఆగస్టు 2ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా రాయచోటి-మదనపల్లె రహదారిలో మంగళవారం సాయంత్రం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. మదనపల్లెకు చెందిన వసిమ్ మరోకరు కలిసి ద్విచక్ర వాహనంలో రాయచోటి నుండి మదనపల్లెకు వెళ్తుండగా చిన్నమండెంకు చెందిన వ్యక్తి తన ద్విచక్ర వాహనంలో రాయచోటి నుండి మదనపల్లెకు వెళ్తుండగా చిన్నమండెంకు చెందిన వ్యక్తి తన ద్విచక్ర వాహనంలో రాయచోటి వైపు వెళ్తూ ఢీకొన్నారు. దీంతో వసీమ్‌కు చెయ్యి విరిగింది. మిగిలిన వారికి ఎలాంటి గాయాలు కాలేదు. వెంటనే 108 ద్వారా గాయపడిన అతన్ని రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు వాహనాలను పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పిడుగుపాటుకు నాలుగు గొర్రెలు మృతి

చిన్నమండెం, ఆగస్టు 2ప్రభాతవార్త:



మండలంలో సోమవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ మేరకు మల్లూరు గ్రామ పంచాయతీ బెల్లంవాండ్లపల్లికు చెందిన జయరామ్ అనే గొర్రెలకాపరి తన ఇంటి వద్దనే మందను తోలుకొని ఉండగా, మంద అనుకుని ఉన్న గుండుపై పిడుగు పడటంతో నాలుగు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి.దీంతో గొర్రెల కాపరి జయరామ్ సుమారు రూ.80 వేలు నష్టపోయినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

## తెలుగు జాతి ముద్దుబిడ్డ పింగళి వెంకయ్య

వీరబల్లి, ఆగస్టు 2ప్రభాతవార్త:



తెలుగుజాతి ముద్దుబిడ్డ పింగళి వెంకయ్యని మట్లి సర్పంచ్ ఎస్. నాగార్జునాచారి అన్నారు. మంగళవారం గ్రామ సచివాలయంలో త్రివర్ణ పతాకాన్ని రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ప్రజల్లో జాతీయ భావం దేశభక్తి పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఆగస్టు 15 నాటికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు రెండవ తేదీ నుండి 15 వరకు జాతీయ జెండా స్వతంత్ర సంగ్రామం తదితర అంశాలను భావితరాలకు తెలియజేయడానికి ప్రయత్నించడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉప్పు వెంకట చలపతి, నాగమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె ప్రజల సంతోషమే జీవితాశయం

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

తంబళ్లపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :



జిల్లాలో అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించి ఆదరించిన తంబళ్లపల్లె ప్రజల సంతోషమే నా జీవితాశయమని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోనఇ గంగిరెడ్డిపల్లి, అన్నగారిపల్లి పంచాయతీల్లో గడప గడపకు తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఆయనకు మహిళలు, రైతులు నీరాజనాలు పలికారు. మీకు ఏ సమస్య వచ్చినా కుల,మత,వర్గ, రాజకీయ బేధాలు లేకుండా తన వద్దకు వస్తే వెంటనే పరిష్కారానికి అందుబాటులో ఉండి కృషి చేస్తానన్నారు.

## భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య

బి.కొత్తకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త :



బి.కొత్తకోట మండల కేంద్రమైన నగరపంచాయతీ కార్యాలయం ముందు నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పింగళి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది మాట్లాడుతూ 1916 లో భారత దేశానికి ఒక జాతీయ పతాకం అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించాడని తెలిపారు. అలాగే స్వాతంత్ర సమరయోధుడు, భారత జాతీయ పతాక రూపకర్త అని కొనియాడారు. భారత జాతీయ ఐక్యతకు కట్టుబడిన గొప్ప నాయకుడని తెలిపారు. మహాత్మాగాంధీ లాంటి వారితో కలసి ఎన్నో ఉద్యమాలు జాతికి అంకితం చేశారన్నారు. భారత మాతకు ఎన్నో సేవలు చేసిన ఘనత పింగళి వెంకయ్య అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమాదేవీ, రెడ్డమ్మ, ఫాజిల్‌అహ్మద్, కిరణ్‌కుమార్, ప్రకా ష్‌రెడ్డి, రాజా, శ్రీనివాసులు, రాంబాబు, పవన్, బాషా, శ్రీనివాసులు, పెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు కూలీరేట్లు పెంచాలి

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :



సివిల్‌సప్లై హమాలీలకు కూలీరేట్లు పెంచి, నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటియుసి రాష్ట్ర సమితీ సభ్యులు సాంబశివ డిమాండ్ చేశారు. మంగళవారం హమాలీల సమస్యల పరిష్కారం కోసం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి పెంచాల్సిన కూలిరేట్ల అగ్రిమెంటు 2021 డిసెంబర్ నాటికి ముగిసిందని ఈ ఏడాది జనవరి కొత్త కూలీరేట్లు పెంచాల్సి ఉండగా ఏడు నెలలు కావస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నిత్యవసర ధరలు పెరిగి కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణం క్వింటాకు రూ.30ల కూలీరేటు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణప్ప, జిల్లా సహాయ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసగౌడ్, పట్టణ కార్యదర్శి మురళి, నాయకులు సురేష్‌కుమార్, వీరంజనేయులు, అయూబ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫింగళి వెంకయ్య జయంతి

వాల్మీకిపురం,ఆగస్టు 2 :ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమర యోధుడు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక పివిసి హైస్కూల్‌లో ఆయన చిత్ర పటానికి విద్యార్థులు,ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెవివి అధ్యక్షుడు ప్రభుచరణ్ మాట్లాడుతూ ఆయన ఎన్నో ఉద్యోగాలు నిర్వహించారు.కానీ తృప్తి పడని ఆయన దేశ స్వాతంత్ర్య సమరం కోసం 1916లో జాతీయ పతాకం అనే గ్రంథాన్ని రచించారు.1921 కాంగ్రెస్ కమిటీ సమావేశాలు విజయవాడలో జరిగినపుడు గాంధిజీ కోరిక మేరకు తివర్ణ పతాకాన్ని చిత్రించి ఇచ్చారు.ఆనాటి నుంచి జాతీయ జండాగా రూపుదిద్దుకొంది.అదే విధంగా స్థానిక మండల కార్యాలయంలో ఎంపిడిఓ షబ్బీర్ అహ్మద్ ఆధ్వర్యంలో సచివాలయాల సిబ్బంది పింగళి వెంకయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పివిసి హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు వెంకటరత్నం, అమరనాథ రెడ్డి,రవీంద్ర రెడ్డి,శేఖర్ రెడ్డి, నాగరాజ, రసూల్, బావాజీ, కల్పలత, వసుమతి, శంకర్, చెంగయ్య, నాగసులోచన, పురుషోత్తం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగలి వెంకయ్య జయంతి

కురబలకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త :



ఆజాదికి అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాక రూపకర్త పింగలి వెంకయ్య జయంతి వేడుకలను మంగళవారం మండల అధికా రులు ఘనంగానిర్వహించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ భీమేశ్వర్‌రా వు మాట్లాడుతూ పింగలి వెంకయ్య జాతీయ సమైఖ్యతకు పాటుపడ్డారని, దేశా నికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ ఆయనను అనుసరించి సమా జాభివృద్ధి కోసం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్‌లు ప్రసంగించారు.ఎంపిడిఓ దిలీప్‌కుమార్, వైస్ ఎంపిపిలు భూదేవి, రమణారెడ్డి, ఆర్‌బికె.ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస, సోమిరెడ్డి, గ్రామ సెక్రటరీ లు ఎన్‌జిటి ప్రసాద్, సఫియా, చంద్రకళ, కోఆప్షన్ మెంబర్లు ఎరసానుల్లా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు మండల స్థాయిలో క్విజ్ పోటీలు

ఎంఈఓ ద్వారకనాథ్

కురబలకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త :

ఆజాదికి అమృత్ మహోత్సవం కార్యక్రమంలో బాగంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు క్విజ్ పోటీలు ఈనెల 4న నిర్వహించనున్నట్లు ఎంఈఓ ద్వారకనాథ్ తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనడానికి 8, 9, 10వ తరగతి విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి మూడునుంచి ఐదు టీమ్‌లు పాల్గొనవచ్చునని తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కురబలకట హైస్కూల్‌లో ఈ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీలకు పంపుతామని చెప్పారు.

## ఘనంగా పింగలి వెంకటయ్య జయంతి

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 2 ప్రభాతవార్త :



మండలంలోని పింగలి వెంకటయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. కస్తూరిబా పాఠశాలలో మంగళవారం జాతీయ పతాక రూపకర్త పింగలి వెంకయ్యను స్మరించుకొంటూ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పింగలి దేశంకోసం చేసిన సేవలను కొనియాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నారాయణ, ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఎఫ్‌పీవో రైతు సంఘాల గ్రూపుల నిర్వహణ భేష్

– డీపీఎం డి.రూతు

తంబళ్లపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :



తంబళ్లపల్లె, ములకలచెరువు, పెద్దమండ్యం మండలాల్లోని ఎఫ్‌పీవో రైతు సంఘాల గ్రూపుల నిర్వహణ బాగుందని ఎఫ్‌పీవో డీపీఎం డి.రూతు కొనియాడారు. మంగళవారం ఆమె ఏరియా కోఆర్డినేటర్ గంగాధర్, ఏపీఎం మురళీ ఆధ్వర్యంలో తంబళ్లపల్లె రైతు సంఘాల గ్రూపుల పనితీరును విశ్లేషించారు. ఈ సందర్భంగా ఎఫ్‌పీవో (ఫార్మా మిత్ర ప్రోగ్రెస్ గ్రూపులు) పొదుపు తీసుకున్న, రుణాల చెల్లింపులపై రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఫ్‌పీవో ద్వారా మూడఉ మండలాల్లో 205 గ్రూపులకు గాను సుమారు 2000 మందికి పైగా మహిళ, పురుష రైతులు సభ్యత్వం పొందినట్లు చెప్పారు. ఆమె వెంట ఎఫ్‌పీవో సీసీ పుష్ప, హెచ్‌డీసీ తులసి, జనరల్ సిసిలు రమణ, శ్రీనివాసులు, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి

దువ్వూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:

హైస్కూళ్లలో చదివే విద్యార్థినీ విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకోవాలని పుల్లారెడ్డిపేట హైస్కూలు హెచ్‌ఎం అహల్యాబాయి అన్నారు. మంగళవారం పుల్లారెడ్డిపేటకు చెందిన 22 మంది విద్యార్థులకు దువ్వూరు గ్రంథాలయంలో శాశ్వత సభ్యత్వం కల్పించారు. ప్రొద్దుటూరుకు చెందిన గజ్జల వెంకటేశ్వర్లు అనే ఉపాధ్యాయుడు 22 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వంద చెల్లించి శాశ్వత సభ్యత్వం కల్పించారు. విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదువుకోవాలన్నారు.

## ఈనెల 13న జాతీయ లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయండి

– మేజిస్ట్రేట్ భరత్‌చంద్ర

తంబళ్లపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :



తంబళ్లపల్లె మేజిస్ట్రేట్ కోర్టులో ఈనెల 13న జరిగే లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలని మేజిస్ట్రేట్ భరత్ చంద్ర సూచించారు. మంగళవారం కోర్టులో న్యాయవాదులు, పోలీసులతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలతో స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగే కక్షిదారులను జాతీయ లోక్‌అదాలత్ ద్వారా ఒప్పించి కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. సుదీర్ఘకాలం పెండింగ్‌లోని సివిల్, క్రిమినల్, జనరల్ కేసులను ఇరువురు కక్షిదారులను ఒప్పించి పరిష్కార మార్గానికి దారులు తప్పక తీసుకురావాల్సివుంది. ఈ సమీక్షలో ఏపీపీ రామకృష్ణ, న్యాయవాదులు గఫార్, షరీఫ్, లక్ష్మీకాంత్, జనార్ధన్‌రెడ్డి, వెంకటరమణ, పోలీసులు, కోర్టు సిబ్బంది గురుప్రసాద్, రెడ్డప్ప, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :



మున్సిపల్ కౌన్సిల్‌హాలులో మంగళవారం జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, నటుడు బళ్ళారి రాఘవల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆద్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఛైర్‌పర్సన్ మనూజారెడ్డిలు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశాభివృద్ధికి వారు చేసిన సేవలు, జాతీయ జెండా రూపకర్తకు సంబంధించిన విషయాలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు మేస్త్రీ శ్రీనివాసులు, ఎస్‌వి.రమణ, రాజేష్, రామిశెట్టి శివయ్య, పాల్ చంద్రశేఖర్, ప్రసాద్, రేణుక, శారదారెడ్డి, ఆర్‌ఓ పల్లవి, డిఈ శీరీష తదితరులు పాల్గొన్నారు.

## బిటి కళాశాల జీఓను వెంటనే విడుదల చేయాలి

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :

బిటి కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటున్నట్లు జిఓను వెంటనే విడుదల చేయాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి మాట్లాడుతూ ఈనెల 7లోపు ప్రభుత్వం జీఓను విడుదల చేయకపోతే ఆమరణ నిరాహారదీక్ష చేపడుతామని హెచ్చరించారు. బిటి కళాశాలను ప్రభుత్వపరం చేయాలని ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో 265రోజులుగా రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం భాదాకరమన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా చొరవ చూపి వెంటనే జిఓ విడుదలకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె.మురళి, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు నవీన్, సూరి, మాదవ్, బ్రహ్మయ్య, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త:



చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర బిసి, కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం డిల్లీ జంతర్‌మంతర్‌నందు బిసి సంక్షేమ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య ఆధ్వర్యంలో బిసిలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు సముచిత స్థానం కల్పించాలని అదే తరహాలో దేశంలో బిసిలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్‌చేశారు. జనగణనలో బిసి కుల జనగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను సాధించేవరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఆంధ్రరాష్ట్ర తరహాలోనే యావత్ భారత్‌దేశంలో బిసిలకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు.

## పోటాపోటీగా క్రికెట్ టోర్నీ

కలికిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త



కలికిరి-సోమల మార్గంలోని పొట్టేకులపల్లి సమీపంలో స్పార్టెన్ వారియర్స్ టి 20 క్రికెట్ టోర్నమెంట్‌లో జట్లు పోటాపోటీగా తమ ప్రతిభకను కనబరుస్తున్నారు. వాల్మీకిపురం సిఐ బి.ఎన్.సురేష్, కలికిరి ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి విష్ణుశివప్రసాద్‌లు టోర్నీని ప్రారంభించి క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. రెండవ రోజు స్పిరిట్ స్టిక్కర్ మదనపల్లి, రాయల్ వారియర్స్‌లు పోటీలో తలబడగా విన్నర్స్‌గా స్పిరిట్ స్టిక్కర్ టీం ఆరురన్‌ల తేడాతో విజయం సాధించింది. టోర్నమెంట్ ఉత్తమ ఆటగాడుగా అశోక్ నిలిచారు. ఐసిసి పుంగనూరు టీం, పిజిఆర్ బ్రూలీన్‌జట్లు తలపడగా విన్నర్స్‌గా పిజిఆర్ బ్రూలిన్ విజేతగా నిలవగా ఉత్తమ ఆటగాడుగా హిదాయతుల్లా నిలిచారు. ఈ టోర్నమెంట్ ధీరజ్‌రెడ్డి, నవతాజ్ రెడ్డి, రెడ్డివారి యోగేష్ రెడ్డి, పలువురు టీం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తునా న్రు.

## తిరువెంగళాపురం పంచాయతీ అభివృద్ధే లక్ష్యం

### నాడు-నేడు పనులతో అభివృద్ధి

బద్వేలు రూరల్, ఆగస్టు 02 ప్రభాతవార్త :



మండల అభివృద్ధే ప్రధాన లక్ష్యం అని, తిరువెంగళాపురం పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎంపీపీ రమణమ్మ, వైసీపీ మండల కన్వీనర్ బోడపాడు రామసుబ్బారెడ్డి, సర్పంచ్ నారిబోయిన సుబ్బ నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం నాడు-నేడు పనులకు భూమిపూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమమే కాదు, పంచాయతీ అన్ని విధాలా అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు-నేడు ద్వారా మెరుగైన వసతులతో పాఠశాలలను ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నారు. ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల మీద దాని ప్రభావం ఉంటుందన్నారు. జగనన్న విద్యా కానుకతో మరో అడుగు ముందుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం మరింత పకడ్బందీగా అమలు చేయడాన్ని, జగనన్న గోరుముద్ద పథకానికి విశేష స్పందన లభించిందన్నారు. నాడు-నేడు ద్వారా తరగతి గదుల నిర్మాణం, ప్రహరీ గోడలు నిర్మించడం, బ్లాక్ బోర్డ్స్, బెంచీలు, మరుగుదొడ్ల నిర్మాణం లాంటి మౌళిక వసతులను ఆధునీకరించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణా రెడ్డి, కాంట్రాక్టర్ మోహన్ రెడ్డి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి పొదిలి పెంచలయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ రాని 78 ఏళ్ళ వృద్ధురాలికి పలువురు సహాయం

బ్రహ్మంగారి మఠం, ఆగస్టు 02 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పోలేరమ్మ నగరిలో నివాసం ఉంటున్న పేద వృద్ధురాలు షేక్ మస్తాన్ బీ అనే 78 ఏళ్ళ వృద్ధురాలికి పింఛన్ 7 నెల నుండి ఆగిపోవడంతో ప్రసార మాధ్యమాలలో వచ్చినటువంటి వృద్ధురాలి దీన స్థితిని గుర్తించి మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి స్పందించి ఈ నెలకు సంబంధించి 2500 రూపాయలు ఎంపీడీవో వెంగమునిరెడ్డి ద్వారా వృద్ధురాలికి అందించడం జరిగింది. అలాగే మండల అధ్యక్షులు చిలేకాంపల్లి వీరనారాయణ రెడ్డి కూడా 2 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వీరితో పాటు మైదుకూరు రూరల్ సీఐ నరేంద్ర రెడ్డి వృద్ధురాలి ఇంటికి చేరుకొని నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. రద్దయిన పింఛను వృద్ధురాలికి వచ్చేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. వీరితో పాటు ప్రొద్దుటూరుకు చెందిన రామసుబ్బయ్య అనే వికలాంగ దంపతులు వచ్చి 2500 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. లింగాపురం గ్రామానికి చెందిన ధనికల వీర ప్రతాప్ యాదవ్ 50 కేజీల బియ్యం బస్తాను వృద్ధురాలికి అందజేశారు. అలాగే ప్రభుత్వం స్పందించి ఆమెకు పింఛన్ వచ్చే వరకూ ప్రతి నెలా పింఛన్‌కు సమానమైన 2500 రూపాయలు ఇంటికి వచ్చి అందిస్తామని రామసుబ్బయ్య తెలిపారు. వృద్ధురాలిపై మానవత్వం చాటుకున్న ప్రతి ఒక్కరూ దయార్థ హృదయులవుతారని వారన్నారు.

## శివాలయం మండల పూజలో పాల్గొన్న పుట్టా

బ్రహ్మంగారి మఠం, ఆగస్టు 02 ప్రభాతవార్త :



మండలంలోని తోట్లపల్లె గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన శివాలయ మండల పూజకు మైదుకూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో అచలానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి పాల్గొన్నారు. శివాలయ ప్రతిష్ఠ జరిగి 41రోజులు పూర్తయిన సందర్భంగా శివాలయం మండల పూజ ఘనంగా నిర్వహించినట్లు శివాలయం కమిటీ సభ్యులు పేర్కొన్నారు. వీరితో పాటు మండల అధ్యక్షులు చిలేకాంపల్లి వీరనారాయణ రెడ్డి, ఎంపీడీవో వెంగముని రెడ్డి, భక్తులు, తోట్లపల్లె గ్రామస్తులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

## సిగటోకా ఆకుమచ్చ తెగులుపై అరటి రైతులు అప్రమత్తంగా ఉండాలి

రైల్వేకోడూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలో ఉన్న వ్యవసాయ అరటి రైతులు సిగటోకా ఆకుమచ్చ తెగుళ్లపై జాగ్రత్తలు పాటించాలని ఉద్యానశాఖ అధికారి ఆసియా తెలిపారు. మంగళవారం మండలంలోని విపిఆర్ కండ్రికలో పలు రైతులకు సంబంధించిన అరటి పంటలకు వచ్చిన తెగుళ్లపై వారు ప్రత్యేకంగా పర్యటించి సంబంధిత రైతులకు పలురకాల సూచనలు, సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా అరటి పంటలకు తేమ శాతం ఎక్కువగా ఉన్నందున ఈ పంటలకు తెగులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని సంబంధిత రైతులు జాగ్రత్తలు పాటించి అరటి పంటకు వచ్చే తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అరటి పంట వేసిన రైతులు నారాయణవర్మ, వెంకటరామరాజు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## చెక్‌బౌన్స్ కేసు అప్పీలులో ముద్దాయికి జైలు శిక్ష ఖరారు

### - నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

కడప లీగల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:

కడప సిటీ, భాగ్యనగర్ కాలనీకి చెందిన కల్లూరి చంద్రశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి రామ్‌నగర్, చిన్నచౌకు చెందిన కోనేటి మురళీకృష్ణ అనే వ్యక్తిపై 2016వ సంవత్సరంలో చెక్ బౌన్స్ కేసును దాఖలు చేయగా రెండో అదనపు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ముద్దాయిని దోషిగా తీర్మానించి ఆరు నెలలు జైలు శిక్ష మరియు చెక్ మొత్తం రూ.4.50లక్ష చెల్లించాలని 2018లో తీర్పును వెలువరించిందన్నారు. సదరు తీర్పును సవాల్ చేస్తూ ముద్దాయి జిల్లా కోర్టులో అప్పీలు దాఖలు చేయగా ఇరు వాదనలు విన్న మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జీ కోర్టు వారు దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును ఖరారు చేస్తూ ఈనెల 1వ తేదీన తుది తీర్పును ఇచ్చింది. అయితే జడ్జిమెంట్ చెప్పే సమయంలో ముద్దాయి హాజరు కావాల్సి ఉండగా ఉద్దేశపూర్వకంగా హాజరుకాక పరారీ అయ్యాడు. జిల్లా కోర్టు వారు ముద్దాయికి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయమని దిగువ కోర్టుకు ఆదేశాలిచ్చారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన తహసీల్దారు

దువ్వూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్దజొన్నవరం ఎక్కుపల్లె గ్రామ సచివాలయాలను మంగళవారం మండల తహసీల్దారు రమాకుమారి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె సచివాలయ రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. అక్కడ పని చేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సచివాలయాల ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. అనంతరం దువ్వూరు సమీపంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు పరిశీలించారు. లబ్ధిదారులు త్వరగా గృహాలు నిర్మించుకోవాలన్నారు. ఆమె వెంట ఆర్ఐ బాలనారాయణస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కోర్సులో ఉచిత శిక్షణ

జమ్మలమడుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జమ్మలమడుగు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో స్కిల్ హబ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా నైపుణ్య అధికారి డి.నాగర్జున తెలిపారు. ఆగస్టు 15 నుంచి జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కోర్సును ప్రారంభిస్తామన్నారు. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ పాస్ అయిన వారు అర్హులన్నారు. నూతన సాంకేతికతను ఉపయోగించి ఇండస్ట్రీ నిపుణుల ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చి అనంతరం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 9000479991, 9398811689 నంబర్లను సంప్రదించాలన్నారు.

## దేశం పట్ల గౌరవాభిమానం కలిగి ఉండాలి

వేంపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త :



జాతి, దేశంపట్ల ప్రతి ఒక్కరు గౌరవాభిమానం కలిగి ఉండాలని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి అన్నారు. ఆర్‌కె వ్యాలీ ట్రిపుల్‌ఐటీలో మంగళవారం ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, స్వాతంత్ర్య సమర యోధుడు బళ్లారి రాఘవల జయంతుల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల ఆగస్టు 15నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నట్లు తెలిపారు. ఆతీయ పండుగలైన స్వాతంత్ర్యం, గణతంత్ర్య దినోత్సవాల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుని దేశభక్తి పెంపొందించుకోవాలని కోరారు.కార్యక్రమంలో పరిపాలనాధికారి డాక్టర్ మహబూబ్ జిలానీ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటరు కోటేశ్వరి, అధికారులు దీప్తి, డాక్టర్ విశ్వనాథరెడ్డి, రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇష్టానుసార కోతలు సరికాదు

వేంపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త :

వేంపల్లెలో రోజురోజుకు కరెంటు కోతలు ఎక్కువ అవుతున్నాయని, ఇష్టానుసారం కోతలు విధించడం సరికాదని ఆమ్ ఆద్మీ పార్టీ పులివెందుల నియోజకవర్గ కన్వీనరు రహంతుల్లా అన్నారు. సోమవారం రాత్రి వర్షం కారణంగా సుమారు ఐదు గంటలు విద్యుత్ కోత విధించారన్నారు. ఒకవైపు దోమల మోత, మరో వైపు విద్యుత్ కోతలతో చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ అధికారులు స్పందించి బాధ్యతగా నడుచుకుని ప్రజలను విద్యుత్ కోతలతో ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు.

## పింగళి వెంకయ్య సేవలు ఎనలేనివి

పులివెందుల, ఆగస్టు 2, ప్రభాతవార్త :



భారత త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు ఎనలేనివని పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, వైస్‌ఛైర్మన్ సర్వోత్తమ్‌రెడ్డిలు అన్నారు. పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో మంగళవారం పింగళివెంకయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వెంకయ్య అని కొనియాడారు. ఈయన వజ్రపు తల్లిరాయి అనే గ్రంథాన్ని ప్రచురించారన్నారు. కంబోడియా అనే పత్తి మీద విశేష కృషి చేసి పత్తి వెంకయ్యగా ఖ్యాతి గడించారని తెలిపారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల పింగళి వెంకయ్య ఇంటికి వెళ్లి ఆయన కుమార్తె మహాలక్ష్మిని సన్మానించి రూ.75లక్షలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలరు కోళ్లభాస్కర్, మైనార్టీ నాయకులు మహబూబ్‌పీరా, విద్యార్థి విభాగం నాయకులు రామలక్ష్మణ్‌రెడ్డి, కాంట్రాక్టరు బ్రహ్మానందరెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఉండాలి

### చిట్వేలి ఎస్ఐ వెంకటేశ్వర్లు

చిట్వేలి, ఆగస్టు 2 ప్రభాతవార్త



భారతదేశ జాతీయ పతకాం రూపకర్త తెలుగువారు కావడం గర్వకారణం అని చిట్వేలి ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పింగళి వెంకటయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని పోలీసుస్టేషన్‌లో చిత్రపటానికి పూలమాలలు వేసి వందనాలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ పతాకానికి ఉన్న విలువ దేశమే గర్వించదగ్గ మువ్వెన్నెల జెండాను చూసి భారతీయులుగా తలెత్తి వందనాలు చేస్తూ 75 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఈ మహోన్నతమైన జెండాను గౌరవించుకోవడంతో పాటు పింగళి వెంకయ్య జన్మదినాన్ని జరుపుకోవడం కూడ మనదేశం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి జాతీయ బావాన్ని పెంపొందించుకోవాలి

### సిఐ రాజా ప్రభాకర్

ఒంటిమిట్ట ఆగస్టు 2 ప్రబాతవార్త :



ప్రతి ఒక్కరూ దేశభక్తి, జాతీయ బావాన్ని పెంపోందించుకోవాలని సిఐ రాజాప్రబాకర్ తెలిపారు. మంగళవారం స్దానిక సిఐ కార్యలయంలో, పోలీస్‌స్టేషన్‌నందు జాతీయజెండా ఎగరవేసి జెండాకు వందనం చేశారు. జిల్లా ఉన్నతాదికారుల ఉత్తర్వుల మేరకు బారతదేశానికి స్వాతంత్రం సిద్దించి 75 సంవత్సరాలు పూర్తి ఆవుతున్న సందర్బంగా ఆజాదీకా ఆమృత్ మహోత్సవాలలో బాగంగా జాతీయజెండా రూపశిల్పి పింగలి వెంకయ్య 146 జన్మదినోత్సవాల సందర్బగా జెండాను ఎగరవేశారు. ఈ

## ప్రతి భారతీయుని గుండెల్లో జాతీయ స్ఫూర్తి రావాలి

### - తహసీల్దారు నాగప్రసన్న లక్ష్మీ

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త:



ప్రతి భారతీయుని గుండెల్లో జాతీయ స్ఫూర్తి రావాలని తహసీల్దారు నాగ ప్రసన్న లక్ష్మీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పీఎస్ గిరాష ఆదేశాల మేరకు ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దారు కార్యాలయంలో విద్యార్థులు, అధికారులతో కలిసి మంగళవారం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాడ వాడలా హర్ ఘర్ తరంగ్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి కార్యాలయంలో ఆ మహనీయుని 146వ జయంతి వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. బళ్లారి రాఘవను ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలన్నారు. దేశభవిష్యత్తును నిలబెట్టిన మహనీయులను విద్యార్థులకు తెలియజేయడం ఉపాధ్యాయుల బాధ్యతగా తీసుకోవాలన్నారు. పింగళి వెంకయ్య త్రివర్ణ పతాకాన్ని భారతదేశం గుర్తు అన్ని మతాలకు అతీతంగా రూపుదిద్దారని ఆమె కొనియాడారు. అనంతరం ఘనంగా ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఎంఈవో చక్రేనాయక్, ఉపాధ్యాయులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆజాదిక మహోత్సవ కార్యక్రమంపై సూచనలు

పుల్లంపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త



ఆజాదిక మహోత్సవ కార్యక్రమంపై మండలంలో ఏవిధంగా నిర్వహించాలి అనే అంశాలపై తహశిల్దా, ఎంపిడిఒ, ఎంఇఒలు పలు సలహాలను, సూచనలను అందజేశారు. మంగళవారం ఎంపిడిఒ సభాభవనంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశిల్దారు నరసింహకుమార్ మాట్లాడుతూ అమృత్ మహోత్సవ కార్యమ్రాన్ని ఏవిధంగా నిర్వహించాలి విషయలపై సవివరంగా తెలియజేశారు. ఈ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాదిక అమృత్ మహోత్సవం

పుల్లంపేటలో, ఆగస్టు 2 ప్రభాతవార్త



ఆఆదిక అమృత్ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని పివిజి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి మాట్లాడుతూ భారతదేశాన్ని స్వాతంత్ర్యం సిద్ధంతి ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నదని ప్రతి భారతీయుడు పాల్గొని ఘనంగా జరుపుకోవాలని, ప్రతి ఇంటిపైన జాతీయ జెండా రెపరెపలాడాలని సూచించారు. ఈ సందర్భంగా భారతమాతకు దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు ఘనంగా నివాళులరి ఒపచారు. భారతజాతి సమైక్యతకోసం ప్రతిఒక్కరు పాల్గొని ఈ ఉత్సవాలను దిగ్విజయం చేయాలని సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దవటం రెడ్డిప్రసాద్, శివశంకర్‌రాజు, గంగనపల్లె వెంకటరమణ, సుజిత, భార తి, గౌరిదేవి, పిఇటి నూకల చంద్రకుమార్

## నేడే పది సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:

2022 పదో తరగతి సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలపై అధికారులు కీలక ప్రకటన చేశారు. గత రెండేళ్ల నుంచి కరోనా కారణంగా ఎటువంటి పరీక్షలను నిర్వహించలేదు. ఈ ఏడాది జరిగిన పరీక్షలు ప్రభుత్వానికి నిరాశ, విద్యార్థులకు నిస్పృహ మిగిల్చింది. అనుకున్న దాని కన్నా కూడా తక్కువ శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దీంతో అలర్ట్ అయిన ప్రభుత్వం ఇక ముందు అలాంటి తప్పులను జరగకుండా జాగ్రత్తలు తీసుకుంది. ఈ క్రమంలో జులై 6 నుంచి 15 వరకు జరిగిన సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను ఆగస్టు 3న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఏపీ ఎస్ఎస్‌సీ సప్లిమెంటరీ రిజల్ట్స్ వెలువడిన అనంతరం బీఎస్‌ఈ.ఏపీ.గో.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఫలితాలు చూసుకోవాలి. జులై 6 నుంచి 15 వరకు జరిగిన పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో దాదాపు 2లక్షల పైచిలుకు విద్యార్థులు హాజరయ్యారు. ఇదిలా ఉండగా ఏపీలో ఈసారి పదో తరగతి ఫలితాలను గ్రేడ్‌లకు బదులుగా మార్కుల రూపంలో ప్రకటించిన విషయం తెలిసిందే. రెగ్యులర్ పరీక్షల్లో మొత్తం 6,21,799 మంది హాజరు కాగా 4,14,281 మంది ఉత్తీర్ణత సాధించారు.

## హిందువులపై దాడిని నిరసిస్తూ బైక్ ర్యాలీ

గాలివీడు, ఆగస్టు 2ప్రభాతవార్త:



హిందువుల మీద, దేవాలయాల మీద దాడులను నిరసిస్తూ పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని నూలివీడు పరిధిలోని సిసి పల్లె గ్రామం వడ్డెపల్లెలోని రామాలయంలో మైక్ సెట్ పెట్టే విషయంలో రెండు వర్గాల మధ్య తలెత్తిన విషయంలో రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదం ఘర్షణ వరకు వెళ్లడంతో అందుకు నిరసనగా విశ్వహిందూ పరిషత్, బిజెపి, ధర్మజాగరన్ సభ్యులు కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ సంఘటనపై గాలివీడు పోలీసుస్టేషన్‌లో డిటి తిమ్మారెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల రాజ, విహెచ్‌పి రాయచోటి అధ్యక్షుడు సుబ్బయ్య స్వామి, ధర్మ జాగరణ ప్రముఖ్ నారాయణ స్వామి, బిజెపి పార్టీ జిల్లా స్థాయి నాయకులు, మండల నాయకులు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, కుడముల రామచంద్రారెడ్డి, శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

రామాపురం, ఆగస్టు 2ప్రభాతవార్త:

మండలంలోని ఆదర్శ పాఠశాలల్లో బుధవారం నుంచి ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్తులు పరీక్షలు రాయనున్నట్లు చీఫ్ శ్యామాలదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి ఎపి గురుకుల కస్తూరిభా ఎపి మోడల్ స్కూల్ పాఠశాల నుంచి 477 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. మొదటి సంవత్సరంలో 277 మంది, రెండవ సంవత్సరంలో 200 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మధ్యాహ ్నం రెండున్నర నుంచి ఐదున్నర వరకు పరీక్షలు జరుతాయని ఆమె తెలిపారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతి

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త :



మంగళవారం జాతీయ పతాక రూపకర్త, స్వతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి రంగసముద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండలం జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీలు మహబూబ్ పీరా, జెల్లీ చంద్ర రాయుడు, కల్వకురి రమణ , పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ బాబు, వార్డ్ నెంబర్లు మాజీ సర్పంచ్ మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ వలంటీర్

గాలివీడు, ఆగస్టు 2 ప్రభాతవార్త :



గ్రామ వలంటీర్లు ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. విధి నిర్వహణలో సేవా దృక్పథంతో వ్యవహరిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు.ఈక్రమంలోనే మండలంలోని గోరాన్ చెరువు గ్రామ పంచాయతీ అవులశెట్టి వారి పల్లెకు చెందిన వలంటీర్ అయిన చలపతి తిరుపతి ఎస్ వి ఆర్ ఆర్ రుయా ఆసుపత్రిలో ఉన్నవారికి పింఛన్ అందించారు. పింఛన్ లబ్ధిదారుడు రామచంద్రా రెడ్డి వారం నుంచి తిరుపతి ఎస్ వి ఆర్ ఆర్ రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇబ్బందికర స్థితిలో ఉన్నాడు. ఇది గమనించిన వలంటర్ చలపతి రుయా ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పింఛన్ అందించారు. గతంలో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రభుత్వం ఉగాది రోజున సేవా రత్న అవార్డు ను అందుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి సరోజమ్మ, సచివాలయ సిబ్బంది, సర్పంచ్ దీప్తి, గ్రామస్తులు తదితరులు వలంటీర్ చలపతిని అభినందించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 2, ప్రభాతవార్త:



సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మలేరియా సబ్ యూనిట్ అధికారి వై. ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 సంవత్సరాలు పైబడిన కిశోర బాలికలు జాగ్రత్తలు పాటించాలన్నారు. చుట్టు పరిసరాలతో పాటు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరాలు ప్రబలిన వెంటనే డాక్టరును సంప్రదించాలన్నారు. వర్షాకాలంలో మలేరియా, డెంగీ వంటి జ్వరాలు రావచ్చని జాగ్రత్తలు పాటించాలన్నారు. హాస్టళ్లలో కిటికీలకు దోమ తెరలు, గుడ్‌నైట్ తదితర వాటిని ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరప్రసాద్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవదానం, సూపర్‌వైజర్లు సురేందర్‌రెడ్డి, శివరంజని, శివ, రామచంద్రయ్య, ఆశా వర్కర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా డైరీలు పంపిణీ చేసిన ప్రధానోపాధ్యాయుడు

రామాపురం, ఆగస్టు 2ప్రభాతవార్త:



మండలంలోని గోపగుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 124 మంది విద్యార్థులకు ఉచితంగా డైరీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇలియాస్ అహమ్మద్ చేశారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామన్నారు. పాఠశాలలోనే విద్యార్థులను మంచి క్రమశిక్షణ మంచి విద్య బోధనలను అందిస్తున్నామన్నారు. పాఠశాలకు కావాల్సిన ఉపాధ్యాయులు అందరూ ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన గంధపు పీరు

చిన్నమండెం, ఆగస్టు 2ప్రభాతవార్త:



మొహారం ఉత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని పీర్ల మకాన్లో హిందు ముస్లింలు అత్యంత భక్తితో మొక్కుకొనే గంధపు పీరును కొలువు తీర్చారు. ఈ సందర్భంగా ముకాన్ కమిటీ సభ్యులు, ప్రజలు పీరుకు సాదివింపులు చేసి సుందరంగా అలంకరించి భక్తితో కొలువు తీర్చారు. అలాగే చిన్నపిర్లను కూడా కొలువు తీర్చారు. నాటి నుండి పీర్లమకాన్‌లో పండుగ సందడి నెలకొననుంది.

## ప్రతి భారతీయుడు జాతీయ జెండా గురించి తెలుసుకోవాలి

### తహశిల్దారు మురళీకృష్ణ

### పింగళి వెంకయ్య జన్మదినంలో భారీ ర్యాలీ

చిట్వేలి, ఆగస్టు 2 ప్రభాతవార్త



భారతదేశంలోని ప్రతి భారతీయుడు మన జాతీయ జెండా గురించి తెలుసుకోవాలని చిట్వేలి తహశిల్దారు పి.మురళీకృష్ణ అన్నారు. మంగళవారం మువ్వెన్నెల జెండా రూపకర్త, స్వర్గీయ పింగళి వెంకయ్య జన్మదినం సందర్భంగా చిట్వేలిలో భారీ ర్యాలీజరిగింది. ఉదయమే తహశిల్దారు మురళీకృష్ణతోపాటు ఎంపిడిఒ మోహన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఇఒఆర్‌డి రమణ, ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి తదితరులు చిట్వేలి హైస్కూల్‌కు చేరుకొన్నారు. ఈ సందర్భంగా చిట్వేలి హైస్కూల్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రెవెన్యూ, పోలసుశాఖ సిబ్బందితో కలిసి విద్యార్థులకు జెండాలు పట్టుకొని భారీ ర్యాలీ ప్రారంభించారు. హైస్కూల్ నుండి చిట్వేలి పాతబస్టాండు వరకు ర్యాలీ సాగింది. అక్కడక్కడ విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశిల్దారు మురళీకృష్ణ మాట్లాడుతూ భారతదేశ జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించిన సందర్భంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయినా కూడా జాతీయ జెండా గురించి విపులంగా ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఈనెల 1 నుంచి 15 వరకు జాతీయ జెండా గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈనెల 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరేలా ప్రతిఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతీయ జెండా గొప్పతనాన్ని ప్రపంచానికే చాటిచెప్పేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిట్వేలి మండలంలో ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ దేవిడ్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ

పులివెందుల రూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త :



భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్ కమీషనరు నరసింహారెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పూలంగళ్ల కూడలి నుండి పాత ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి జాతీయ జెండాలను రెపరెపలాడించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్‌లకు సత్కారం

నందలూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త



భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జన్మదినం సందర్భంగా మంగళవారం లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్, వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో దాసరి నరసింహులు అధ్యక్షతన మన్యం రామ్మోహన్ ముఖ్యఅతిథిగా నాగిరెడ్డిపల్లె గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ అయినటువంటి విశ్రాంత సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ మల్లికార్జునశర్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సానా వెంకటరెడ్డి, కొత్తపల్లె శ్రీనివాసాచారిలకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మన్యం రామ్మోహన్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య ఉన్నత జాతీయ భావాలు కలిగిన వ్యక్తి అని బ్రిటీష్‌వారి పాలన అనంతరం భరతమాతకు మనకంటూ ఒక జాతీయ జెండా ఉండాలని, ఆ నాటిపెద్దల మన్ననలు పొంది జాతీయ పతాకం రూపకల్పన చేసిన గొప్ప వ్యక్తి మన ఆంధ్రుడు అవ్వడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అనంతరం పలువురు వక్తలు పింగళి వెంకయ్య చేసిన సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ కుర్రా మణియాదవ్, వాకర్స్‌క్లబ్ ప్రెసిడెంట్ శ్యామనబోయిన గురుప్రసాద్, మోడపోతుల రాము, జంగంశెట్టి చంద్ర, సుబ్రమణ్యం, ఆనంద్‌కుమార్, హరిప్రసాద్, వెంకటేశ్, రత్నంశెట్టి రామ్మోహన్‌రెడ్డి, తానకుర్తి వెంకటయ్య, దేవిడ్, గంగయ్య, యందులూరి నరసింహా, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.